TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 52 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.15.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ఈ నెల 17 నుంచి పోషణ మాసం ప్రారంభం

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాస మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. చిన్నారులు, మహిళల ఆరోగ్యం, పోషకాహారాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మహోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తోంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా అంగన్వాడీ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికీ పోషణ సందేశం చేరవేసేలా ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసింది. పోషణ మాసం మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజా ప్రతినిధులంతా చురుకుగా పాల్గొనాలని, తమ తమ నియోజకవర్గాల్లో ఈ కార్యక్ర మాలకు ప్రోత్సాహం కల్పించాలని మంత్రి సీతక్క రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు అందరికి లేఖలు పంపారు. ఈ సందర్భంగా ఆదివారం మంత్రి సీతక్క ఒక ప్రకటన విడుదల చేశారు. కుటుంబ ఆరోగ్యానికి పోషకాహారం మొదటి అడుగు అయిన నేపథ్యంలో, ప్రతి ఇంటిలో పోషణపై చైతన్యం కల్పించడమే ఈ మాసం ప్రధాన ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి ఐసిడిఎస్ ప్రాజెక్టుకు రూ.30 వేలు, ప్రతి జిల్లాకు రూ.50 వేలు నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులను ఉపయోగించి గ్రామస్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోషణపై చైతన్య కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు, ఆరోగ్య పరీక్షల క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

జంక్‌ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ

ఈ పోషణ మాసం సందర్భంగా చిన్నారులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యతో పాటు, శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సీతక్క ఆ ప్రకటనలో తెలిపారు. జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు, అలాగే చక్కెర, ఉప్పు, నూనె వాడకంపై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో సక్రమమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు అంగన్వాడీ కార్యకర్తల సహకారంతో ప్రతి ఇంటికీ పోషణ సందేశం తీసుకెళుతామని పేర్కొన్నారు. పోషణ మిషన్‌లో



పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా కుటుంబాల్లో పోషకాహారంపై సమగ్ర అవగాహన కలిగించాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని మంత్రి తెలిపారు. వోకల్ ఫర్ లోకల్ నినాదంతో గ్రామీణ స్థాయిలో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించి ఆత్మనిర్భరతను పెంచే కార్యక్రమాలు కూడా ఇందులో భాగంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టెక్నాలజీ వినియోగంతో గ్రామస్థాయిలోనూ పోషణ డేటాను సేకరించి, వాటిపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపడతామని వెల్లడించారు.

మెగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి

పోషణమాస కాలంలోఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఇప్పటికే చర్యలు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. పోషణ తెలంగాణ నిర్మాణం మనందరి బాధ్యత, ప్రతి గ్రామం, ప్రతి కుటుంబంలో ఈ చైతన్యంపెంపొందాలి,ప్రజాప్రతినిధులసహకారంతోఈమహోత్సవాన్ని విజయవంతం చేసి,ఆరోగ్యతెలంగాణకు బాటలువేస్తామనిఅన్నారు.పోషణ మాసంలో భాగంగా ప్రతిరోజుచేపట్టాల్సినకార్యక్రమాలవివరాలనుసిద్ధంచేసిజిల్లాలకు పంపిం చామని, అందుకు అనుగుణంగాఆయాకార్యక్రమాలనురాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలని సూచించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

జోగులాంబ గద్వాల :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దమ్ముంటే.. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తేరు మైదానంలో ఏర్పాటు చేసిన గర్జన సభకు కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రేవంత్ రెడ్డి గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపాలని చెప్పిన మాట ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు సీరియస్‌గా ఉందని, రాబోయే తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఉపఎన్నికలు వస్తాయని అన్నారు. దీనికోసం గద్వాల ప్రజలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, 350 పడకల ఆస్పత్రి నిర్మాణం కేసీఆర్ హయాంలోనే వచ్చాయన్నారు. జిల్లా కేంద్రంలో 1375 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ నాయకులు రంగులు మార్చి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి అదనంగా 10 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందన్నారు.

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. రూ. రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని తెలిపారు. సీడ్, పత్తి రైతులు డబ్బులు అందక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభివృద్ధి కోసమే పార్టీ మారినట్టు చెప్పారని ఇప్పుడేం అభివృద్ధి జరిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఉప ఎన్నికలు వస్తాయని భయంతోనే పార్టీ మారలేదని, బీఆర్ఎస్‌లోనే ఉన్నానని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న మాట ఏమైందని అడిగారు. సాగు నీరు సమృద్ధిగా లభించేందుకు గట్టు, తుమ్మిళ్ల ప్రాజెక్టులు చేపడితే వాటిని ఎండబెడుతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వలసలకు కేరాఫ్‌గా ఉన్న పాలమూరును తెలంగాణ ఏర్పడ్డాక అభాగ్యులకు అన్నం పెట్టే జిల్లాగా చేశామని ఆయన తెలిపారు. అంతేకాక కేసీఆర్




1020 గురుకులాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో విద్యార్థులు ఎలుకలు కొరికి చనిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలంపూర్ నియోజకవర్గం పెద్ద తాండ్రపాడులో నిర్మించ తలపెట్టిన విత్తనాల ఫ్యాక్టరీని రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ రద్దు కోసం ఆందోళన చేసిన రైతులను 15 రోజులపాటు జైల్లో పెట్టిన దుర్మార్గపు పాలన కాంగ్రెస్‌దని అన్నారు.

నిర్మల్ ప్రాంతంలో చేపట్టే విత్తనాల ఫ్యాక్టరీని రద్దు చేసినట్టే పెద్దతాండ్రపాడులో ఏర్పాటు చేసే విత్తనాల ఫ్యాక్టరీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మెన్ బిఎస్ కేశవ్, జడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, 10మంది కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీలు చల్ల వెంకట్రాంరెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, బాసు హనుమంత నాయుడు, నాగర్‌దొడ్డి వెంకట రాములు, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

## బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో

శంషాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్‌వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ – 2025' పేరుతో ఏర్పాటు చేశారు. ఆ ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను శనివారం పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. బీఎన్ఐ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే ఈ ఈవెంట్‌లో పారిశ్రామికవేత్తలు, వ్యాపార దృక్పథం కలిగిన వ్యక్తులు హాజరవుతారు. ఈ గోనాట్–2025కు భారత్, మధ్య ప్రాచ్య దేశాలు, పొరుగు దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు రానున్నారు. 200 పైగా ఎంఎస్ఎంఈలు తమ విభిన్న ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద బీఎన్ఐ రీజియన్‌గా నిలిచిన బీఎన్ఐ హైదరాబాద్, 400 పైగా పరిశ్రమల్లో 4,000 పైగా వ్యాపార యజమానులను కలిగి ఉంది.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ భవిష్యత్తు, దేశ నిర్మాణంలో వాటి పాత్ర, ఈ రంగాన్ని బలపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై డైనమిక్ ఫైర్‌సైడ్‌గా ఉంటుందన్నారు. బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదనీ, ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టమని అన్నారు. సరైన అవకాశాలతో, పెద్ద కలలతో గ్లోబల్ స్టేజ్‌లో నిలబడే అవకాశాన్ని అందించడం తమ లక్ష్యమన్నారు. అనంతరం లీడ్ ఆర్ బ్లీడ్ పుస్తక రచయిత, క్వాంటమ్ లీప్ లెర్నింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు రాజీవ్ తల్రేజా, జూహౌ కార్పొరేషన్ ఇంజినీరింగ్, బిజినెస్ సొల్యూషన్స్ డైరెక్టర్, జూహౌ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు రాజేంద్రన్ దండపాని, జెట్ సెట్‌గో ఏవియేషన్ సహ వ్యవస్థాపకురాలు, సీఈఓ కనికా తెక్రివాల్ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో




బేకింగ్, ఫొటోగ్రఫీ, ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ స్టైలింగ్, అడ్వర్టైజింగ్, ఫుడ్ ఇన్నోవేషన్ వంటి విభాగాల్లో చాప్టర్ కాంటెస్టులు, వ్యక్తిగత పోటీలు సృజనాత్మకతతో సందడిగా సాగాయి. మొదటి రోజు అజీమ్ బనాత్వాలా స్టాండ్–అప్ కామెడీ ఆకట్టుకుంది.

ఉత్తమ ప్రతిభావంతులకు అవార్డ్స్ అందించారు. రీగల్ రెసిడెన్సెస్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమానికి కో–స్పాన్సర్లు ఓపీపీఈఐఎన్, పోకర్ణా లిమిటెడ్, లియో పాకర్స్ అండ్ మూవర్స్ ప్రయివేట్ లిమిటెడ్ గోల్డ్ స్పాన్సర్‌గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ.సతీష్‌కుమార్, శ్రీఆదిత్య కెడియా రియల్టర్స్ ఎల్ఎల్పీ విష్ణు కుమార్ కెడియా, ఓపీపీఈఐఎన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాస్ రాజు, క్యాంట్రా క్వార్ట్జ్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ చంద్ర జైన్, లియో పాకర్స్ అండ్ మూవర్స్ ప్రయివేట్ లిమిటెడ్ శ్రద్ధా షా తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో రూ.500 కోట్ల విలువైన భూమి హైడ్రా స్వాధీనం



శంషాబాద్ : అమృత్ తెలంగాణ: 'పైగా భూములు' అంటూ ప్రభుత్వ భూములను కొంతమంది ప్రయివేటు వ్యక్తులు ఆక్రమించి, నిర్మాణాలు చేపడితే శనివారం హైడ్రా అధికారులు ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, స్వాధీనం చేసుకున్నారు. ఈ భూమి విలువ సుమారు రూ.500 కోట్లు ఉంటుందని అంచనా. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని సాతంరాయి గ్రామం సర్వే నెంబర్ 17లో12 ఎకరాల ప్రభుత్వ భూమిని 2011లో అప్పటి ప్రభుత్వం.. ఇంటర్మీడియట్ బోర్డుకి శిక్షణా కేంద్రాల ఏర్పాటు కోసం అప్పగించింది. అయితే ఆ భూమి పైగా భూమి అని పేర్కొంటూ కొంతమంది కబ్జా చేసి, అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిని విడిపించాలని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు, స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించింది. అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించుకొని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఇనుప స్తంభాలు పాతి ఫెన్సింగ్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా హైడ్రా ఇన్స్‌స్పెక్టర్ సీహెచ్ తిరుమలేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోందని తెలిపారు. నగరంతో పాటు చుట్టుపక్కల ప్రభుత్వ భూములను జల్లెడ పడుతూ ఇప్పటికే వందలాది ఎకరాలను హైడ్రా స్వాధీనం చేసుకుందని చెప్పారు. సాతంరాయిలోని ఆ భూమిని ప్రభుత్వం 2011లో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డుకు కేటాయించిందన్నారు. అయితే ఈ భూమి తమదంటూ స్థానికంగా నాయకులుగా చెలామణి అవుతున్న ఒక నాయకుడితో పాటు అనీష్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ క్లెయిమ్ చేస్తూ బోర్డులు పెట్టిందని తెలిపారు. కబ్జాదారులు నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నించడంతో స్థానికులు హైడ్రాకు ఫోటోలు పంపించారని చెప్పారు. రాళ్ళు రప్పలతో వ్యవసాయ వినియోగానికి అవకాశం లేని ఈ ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేస్తున్నామంటూ అసఫ్ జాహీ పైగా కుటుంబ వారసుల నుంచి కొన్నామంటూ కబ్జాదారులు చెబుతున్నారని తెలిపారు. కాగా, శంషాబాద్ పరిధిలో పైగా కుటుంబాలకు చెందిన భూములు లేవని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారని తెలిపారు. వేరే చోట ఉన్న ఆ భూముల రికార్డులను ఇక్కడ చూపించి కబ్జాలకు పాల్పడినట్టు తెలిపారు. అనీష్ కన్స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన శ్రీపాద దేశ్‌పాండే పలు భూముల వివాదాల్లో ఉన్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. ఈ అంశాలన్నింటినీ పరిశీలించి అక్రమ నిర్మాణాలను హైడ్రా తొలగించిందని తెలిపారు. భూ వివాదంపై అనీష్‌కన్స్ట్రక్షన్‌సంస్థ యజమాని శ్రీపాద దేశ్‌పాండే మాట్లాడుతూ.. కోర్టులో కేసు ఉండగానే హైడ్రా అధికారులు కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా కూల్చివేయడం అన్యాయమని అన్నారు.

## గ్రూప్–1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

సిద్దిపేట : 'పలానా మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు లంచం అడిగారని ఓ వైపు నిరుద్యోగులు చెబుతుంటే, మరోవైపు గ్రూప్–1 పరీక్ష ఇంత నిర్లక్ష్యంగా నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు.. ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది.. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పంచిలో మెగా జాబ్‌మేళాను ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలని కోరారు. తప్పు సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర?త్వమని అన్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, రెండేండ్లు పూర్తవుతున్నా ఉద్యోగాలు ఏమయ్యాయని రేవంత్ రెడ్డిని



ప్రశ్నించారు. అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా జాబ్ క్యాలెండర్ అని పారిపోయారని తెలిపారు. హుస్నాబాద్ సభలో ప్రియాంక గాంధీతో చెప్పించిన నిరుద్యోగ యువతకు రూ.4 వేల నిరుద్యోగ భృతి సంగతి ఏమయిందని ప్రశ్నించారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసిందని, మీ పక్షాన తాము అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు అనుకుంటారని, అలా అనుకోవడంలో తప్పులేదు కానీ జీవితంలో మొదటి అడుగు పడటం అనేది చాలా ముఖ్యమన్నారు. దాదాపు 30 కంపెనీలు మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇక్కడికి వచ్చాయని తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## 15న కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ కు ప్రధాని మోడీ

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: 15న కోల్‌కతాలోని ఈస్టర్న్ కమాండ్ హెడ్‌క్వార్టర్స్‌లో జరగనున్న మూడు రోజుల కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. ఈ సంవత్సరం కాన్ఫరెన్స్ థీమ్ "యర్ ఆఫ్ రిఫార్మ్స్ – ట్రాన్స్‌ఫార్మింగ్ ఫర్ ది ఫ్యూచర్". ఇందులో సైన్యంలోని సంస్థాగత సంస్కరణలు, సాంకేతిక ఆధునీకరణ, విభాగాల సమన్వయం, బహుళ రంగాల యుద్ధ సన్నద్ధత వంటి అంశాలపై చర్చ జరగనుంది. మోదీ సెప్టెంబర్ 14 సాయంత్రం అస్సాంలోని జోర్హాట్ నుంచి కోల్‌కతాకు చేరుకొని రాజ్‌భవన్‌లో రాత్రి ఉండనున్నారు.



# యూరియా దొంగలకు కేసీఆర్ సైనికుల గురించి మాట్లాడే హక్కు లేదు.

**యూరియా కొరతకు కాంగ్రెస్ పార్టీ నే ప్రధాన కారణం**
**పాలన మీద చిత్త శుద్ధి లేకనే రైతుల బతుకులు ఆగం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ**
**సోమ్ముమాదే సోకుమాదే**
**కొబ్బరికాయలు కొట్టాం అభివృద్ధి పనులు చేపడుతాం**
**ఎమ్మెల్యే వాటా వచ్చిన దాంట్లోనే అభివృద్ధి పనులు**
**రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్**
**శాసనసభ్యులు అనిల్ జాదవ్ వాటాతోనే సిరికొండలో అభివృద్ధి పనులు**
**కాంగ్రెస్ పార్టీ కలలు కనండి కానీ కలలు నిజం కావు**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలే**
**కాంగ్రెస్ పార్టీ లాగా 420 హామీలిచ్చి మర్చిపోలేదు**
**కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే మేనిఫెస్టో పెట్టిన హామీలన్నీ అమలు చేయండి**
**మహాలక్ష్మి పథకం .రాజీవ్ వికాస్. విద్యార్థులకు స్కూటీలు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చండి**

అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే మేనిఫెస్టో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలనిపిరి కొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెంటన్న. ఎక్బాల్.రోహిదాస్ విజయ్ కుమార్.చందు .లతీఫ్ . మల్లేష్. అన్నారు ఆదివారం సిరికొండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను నమ్మించి గొంతు కోస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇచ్చిన ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చలేదని విమర్శించారు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సిరికొండలో ముమ్మరంగా పర్యటిస్తున్నారని ఒకరోజు తప్పి ఒక్కరోజు పర్యటిస్తూ ప్రజలతో మమేకంగా ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారని .కాంగ్రెస్ పార్టీ నాయకులు చూడలేక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పై విమర్శలు చేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే కోటాలో వచ్చిన నిధులే సిరికొండ అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమి పూజ చేయడం జరిగిందని ఈ విషయం కూడా కాంగ్రెస్ పార్టీలు నాయకులకు తెల్వదా అని విమర్శించారు రానున్న రోజుల్లో సిరికొండ గ్రామానికి మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. నిధులు మావే అభివృద్ధి పనులు మావి కాబట్టి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు అభివృద్ధి చూసి ఓర్వలేకనే ప్రభుత్వంలో ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి పనులు దూరం పెడుతూ శాసనసభ్యులు అనిల్ జాదవ్ సిరికొండ గ్రామానికి అభివృద్ధి పనులు చేపడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు రైతులు చెప్పులు పెడుతూ యూరియా తీసుకుంటున్నారని తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హయాంలో ఎలాంటి రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా సరఫరా చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీలను కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చిన ఘనత తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దని కాంగ్రెస్ నాయకులు మరిచిపోయారా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు ఎలా పోతుందో మీకు కూడా తెలవదా రాత్రి సమయంలో కరెంటు పోతే రాని పరిస్థితి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాపురించిందని అన్నారు . రైతులకు వ్యవసాయానికి కరెంటు ఇవ్వలేక పోతున్న కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి



చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కలలు కనండి కానీ అవి నిజం కావని గుర్తుంచుకోవాలి ఎందుకంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు .మీరు ఎన్ని అబద్ధాలు ఆడిన ఇచ్చిన హామీ నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేక ప్రజల ఇబ్బందుల గురవుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రోహిదాస్ విజయ్ కుమార్.తంబారావు. భీం రావ్ పటేల్. లక్ష్మణ్ రావు .మల్లరెడ్డి.నర్సయ్య. ప్రకాష్ లక్ష్మణ్.సునీల్ కృష్ణయ్య. గణేష్ .అజ్గర్.గంగన్న.రాజు. స్వామి.నరేష్ . సతీష్.గంజానంద్ .ఇంధల్. అక్తర్. అచ్చుత్ రావ్. అక్బర్ అలి .రాజు.రాజేష్. మహమ్మద్ . ఆశ్రాఫ్ అలీ. స్వామి . అబ్బుసెన్. నర్సింలు . సులేమాన్.ఈశ. సంతోష్ .ఇస్తారి. ప్రభాకర్ పటేల్ ప్రకాష్ పటేల్ బోథ్ . ఖానాపూర్ నియోజకవర్గ పార్టీ నాయకులు.వివిధ గ్రామాల పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాల సంఘం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



తలమడుగు మండలం మాల సంఘం ఆధ్వర్యంలో మరణించిన కుటుంబాన్ని ఉదార చాటుతున్న దృశ్యం

అమృత్ తెలంగాణ తలమడుగు మండల్ న్యూస్ తలమడుగు మండలంలో సుంకిడి గ్రామానికి చెందిన దాసరి ప్రశాంత్ ఈ మధ్యకాలంలో మరణించారు చనిపోయిన సందర్భంగా అత్యంత పేద కుటుంబమైన దాసరి ప్రశాంతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో మాల సంక్షేమ సంఘం తలమడుగు మండల శాఖ ఆధ్వర్యంలో దాతల ద్వారా సేకరించినటువంటి విరాళాలు 10,000 పదివేల రూపాయలను మరణించిన దాసరి ప్రశాంత్ కుటుంబా సభ్యులకు అందించడం జరిగింది ఈ కుటుంబంలో ఉమ్మడి ఆస్తి అయినటువంటి భూమి 7 ఎకరాలకు సంబంధించి భూమి పంచి ఇవ్వని కారణంగా మానసిక శోభకు గురై ప్రశాంత్ పెదనాన్న ఆయన దాసరి పెద్ద లింగన్న ఆస్తి పంచి ఇవ్వని కారణంగా ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ ఆత్మహత్యకు ప్రధాన కారకులుగా వారి పెదనాన్న దాసరి పెదలింగనని జిల్లా పాలన అధికారి దృష్టికి జిల్లా ఎస్పీ దృష్టికి మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేయడమైనది కాని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు కాబట్టి అధికారులు వెంటనే స్పందించి దాసరి ప్రశాంత్ కుటుంబానికి సంబంధించిన మూడున్నర ఎకరాల భూమిని పంచి ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో తలమడుగు మండల అధ్యక్షుడు గూకుంటి క్రాంతికుమార్,ప్రధాన కార్యదర్శి నిమ్మల గజానంద్, కోశాధికారి మగ్గిడి ప్రకాష్ గడుగు పోచ్చన్న నర్సింలు, మాజీ అధ్యక్షులు అల్లూరి భూమన్న, మండల సభ్యులుఆయా గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు దేవన్న,శ్రీనివాస్ ప్రవీణ్ గారు,లింగన్న ప్రభాకర్ ,రాజేశ్వర్,మాజీ mptc నర్సింలు ,రాజనాలకృష్ణ,మరియు సుంకిడి గ్రామస్తులు పాల్గొన్నారు.

# DVMC జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమితులకు సన్మానం





ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ DVMC జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమితులైన ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ న్యాయవాది ఆరెల్లి మల్లేష్ మాదిగ మరియు తలమడుగు గ్రామానికి విచ్చేసిన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంద కార్తీక్ మాదిగ, సీనియర్ నాయకులు న్యాయవాది వినయ్ సాగర్ మాదిగలను బ్లూ భీమ్ యూత్, మాదిగ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించడం తదితరులు పాల్గొనడం జరిగింది...

# పత్తి విత్తనాలు యూరియా కొరత తెచ్చి రైతుల ఆదాయానికి గండి వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

**యూరియా రైతులకోసం బీఆర్ఎస్ పార్టీ పోరు బాట..!!**
**బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ నాయకత్వంలో ఇచ్చోడ మండల బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం.!!**
**యూరియా కొరత పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి ఖండిస్తూ ఇచ్చోడ మండల కేంద్రంలో నిరసన తెలిపిన ఇచ్చోడ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు.!!**
**ఇచ్చోడ బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ క్రిష్ణరెడ్డి మాట్లాడుతూ.**
**రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది**

అమృత్ తెలంగాణ ఇచ్చోడ మండల్ న్యూస్ .ఒక్క సంచి యూరియా కోసం చెప్పులు, పట్టా పుస్తకాలు లైన్లో పెట్టి గంటలు తరబడి నిలబడి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని బిఆర్ఎస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షులు, ఏనుగు క్రిష్ణ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఒక్క యూరియా బస్తా కుడా దొరకని పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగారైతులు యూరియా కావాలని మొత్తుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది అని ఆయన అన్నారు.రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వలో చలనం లేదు అని ఆయన ఆరోపించారు.అటు రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత ఉంది అని తెలిపారు.PACS కేంద్రాల వద్ద యూరియా కోసం రాత్రంబవళ్ళు తిండి నిద్రా హారాలు మాని రైతులు పడిగాపులు కాసిన పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్థాయని కేసీఆర్ గారు ఎప్పుడో అన్నారు అని ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని రైతులు బాధపడుతున్నారు అని ఆయన అన్నారు .కేసీఆర్ రాకున్నా మొదలు ఏ పరిస్థితులు ఉన్నాయో కాంగ్రెస్ పార్టీ వచ్చాక మళ్ళీ అవే పరిస్థితులు వచ్చాయి అని ఆయన తెలిపారు పత్తి,మొక్క జొన్న కాయదశకు పంట వచ్చింది ఈ రెండు మూడు రోజుల్లో యూరియా అందకపోతే దిగుబడి రాదు. రైతు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది అని ఆయన స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అనాడు అనేక ఆగం మాటలు మాట్లాడినారు,మాది రైతు ప్రభుత్వం అని మోసం మాటలు చెప్పారు.కాని ఇది రైతు రాజ్యం కాదు దగా రాజ్యాంగ మారింది అని ఆయన అన్నారు.2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారు అని ఆయన అన్నారు.15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబందు ఎగొట్టారు అని ఆయన అన్నారు.వడ్లకు 500 బోనస్ అని చెప్పారు



దాని ఊసే లేదు.వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు అని ఆయన తెలిపారు.ఒక్క యూరియా బస్తా ఇచ్చాడు చాతకాదు కానీ లక్ష యాభై వేల కోట్లతో మూసి రివర్స్ ఫ్రంట్ చేస్తా అంటాడు,రైతులకు ఒక్క యూరియా బస్తా ఇయ్యచేత కాదు కానీ లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటీ కడుత అంటాడు రేవంత్ రెడ్డి,హామీల అమలు గురించి అడిగితే కేసీఆర్ అప్పులు చేసిండు అని మాట్లాడుతున్నారు అని ఆయన అన్నారు.మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది,ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది,ఇప్పటి కైనా కమిషన్ లు తీసుకునుడు ఢిల్లీకి మూటలు పంపుడు లాంటి పనులు, బుడ్డర ఖాన్ మాటలు మాట్లాడటము అపి పాలనా మీద ద్రుష్టి పెట్టి రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేసి ఇచ్చిన హామీలు అమలు చేయమని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముండే పాండరంగ్, ఎంపీటీసీ ఘడ్గే సుభాష్,మాజీ ఎంపీటీసీ నర్వాడే రమేష్,గణేష్, మైముద్, భీంరావ్, మహేష్, ప్రవీణ్, గోపు వినోద్, లక్ష్మి, పెంటన్న మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# హిందీ దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్.




హిందీ దివస్ సందర్భంగా పోస్టల్ ఆవిష్కరిస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సెప్టెంబర్ 16వ తేదీన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగబోయే జిల్లా స్థాయి హిందీ పర్వ్-2025 కార్యక్రమం పోస్టర్లను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుకుమార్ పెట్కులే , దత్తాత్రేయ ద్రోణాలే, కోశాధికారి ఏ . చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు కె .ప్రథమ్ జావేద్ అలీ , అత్తం పవార్ లతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించిన తర్వాత ఆయన మాట్లాడుతూ జాతీయ భాష హిందీ సేవ చేయడం గొప్ప విషయమని హిందీ సేవా సమితి చేస్తున్న భాషాభివృద్ధి కార్యక్రమం ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే మాట్లాడుతూ 16న మంగళవారం జరిగే కార్యక్రమానికి జిల్లాలో ఉందా హిందీ ఉపాధ్యాయులందరికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాశాఖ అధికారిని కుష్బూ గుప్తా లు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని పాఠశాలలో నుండి వ్యాసరచన , ఉపన్యాస, చిత్రలేఖనం, పాటలు , నృత్య పోటీలలో విద్యార్థులు పాల్గొనాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం హిందీ భాషా సేవా సమితి నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకుంటారని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖుల చేత బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం కూడా ఉంటుందని, జాతీయ భాష హిందీ సేవకై హిందీ ప్రేమికులంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# రాయికల్ పట్టణంలో పర్యటించిన మాజీ మంత్రి తాటిపత్రి జీవన్ రెడ్డి




కుంటను పరిశీలిస్తున్న జీవన్ రెడ్డి




రాయికల్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 14 రాయికల్ పట్టణ కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహం వద్ద కుంటను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి రాయికల్ పట్టణంలోని పలు కుంటలు కాల్వర్టులు పరిశీలించారు నిధులు సమస్య కాదు అంబెడ్కర్ విగ్రహం సమీపంలోని కుంట సుందరికరణ ప్రధానం అన్నారు కుంట చుట్టూ డ్రైనేజీ నిర్మాణం చేయాలని అన్నారు మురికి నీరు కుంటలో చేరకుండా చుట్టూ డ్రైనేజీ నిర్మాణం చేస్తే రాయికల్ పట్టణంలో మరో హుస్సేన్ సాగర్ లాగా రాయికల్ పట్టణ నడి ఒడ్డున సుందరికారంగా ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా మారుతుంది అన్నారు నిధులు సమస్య కాదు అని అన్నారు ప్రభుత్వం ప్రతి మున్సిపల్ కి 15 కోట్లు మంజూరు చేస్తుంది రాయికల్ పట్టణానికి కూడా 15 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు అధికారులతో ఫోన్ లో మాట్లాడిన జీవన్ రెడ్డి ఇటిక్యాల్ వెళ్తున్న దారిలో రోడ్ల పై నీరు నిలిచి దోమల బెడద ఉంది డెంగ్యూ వచ్చే అవకాశాలు ఉన్నాయి రాయికల్ లో డెంగ్యూ తీవ్రత ఏ విందంగా ఉందో మీకు తెలుసు అయిన ఇలాంటి నిర్లక్ష్యం ఏంటి అని అధికారులను ప్రశ్నించారు తక్షణమే సమస్య పరిష్కరించాలి అని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హిందీ దినోత్సవం హిందీ ఉపాధ్యాయురాలు కల్పనకి లైన్స్ క్లబ్ సన్మానం.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు జిల్లాలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ఈ సంవత్సరం 28 మందిని ఎంపిక చేసి సన్మానించారు. ఇందులో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇంద్రవెల్లి మండలం ఎం.పీ యు.పి.ఎస్ ఏమైకుంట లో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు శ్రీమతి కల్పన వాడాయి లను సన్మానించారు. విశేషమేమిటంటే ఒక ఇండిపండితురాలికి హిందీ దినోత్సవం సెప్టెంబర్ 14 రోజున తాను అంకితభావంతో చేస్తున్న ఉపాధ్యాయ వృత్తి ని సేవలను గుర్తించి హిందీ దినోత్సవం సన్మానించడం చాలా సంతోషంగా ఉందని కల్పన పెట్కులే అన్నారు. ఇంకో విశేషమేమిటంటే హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షునిగా, సాహితీవేత్తగా విశేష సేవలు అందిస్తున్న సుకుమార్ పేట్కులే కు కల్పన మేడం భార్య కావడం గర్వంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ అశోక్ మంద ,ప్రధాన కార్యదర్శి లయన్ భగవాన్ దాస్, కోశాధికారి లయన్ బూక గంగయ్య, లయన్ రమాకాంత్ ,లయన్ ప్రేమ్ రాజ్ గౌడ్, లయన్ రవీంద్ర తదితరులు వారి సేవలను కొనియాడి శాలువా, ప్రశంస పత్రం ,మేమేంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు. పాల్గొన్నారు

## కూనింటి ముత్యం రెడ్డి సంవత్సరీకం కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నివాళులు అర్పిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ లోని కైలాస్ నగర్ లోని బ్రహ్మకుమారీస్ సెంటర్ లో జరిగిన స్వర్గీయ కూనింటి ముత్యం రెడ్డి సంవత్సరీకం కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 14: మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో 19వ వార్డు గోల హనుమాన్ మందిరం వెనుక కల్వర్టులో మురికి నీరు ఆగిపోయి రోడ్డుపై ప్రవహించుటవలన మున్సిపల్ సిబ్బంది తక్షణమే స్పందించి కల్వర్టులు ఆగిపోయిన మురికి నీరును శుభ్రం చేయడమైనది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు మురికి కాలువల్లో ప్లాస్టిక్ బాటిల్స్ గ్లాసులు బొంతలు ప్లాస్టిక్ కవర్స్ వేయడం వలన కల్వట్ల కింద తట్టుకొని రోడ్డుపై ప్రవహించడం వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది పారిశుద్ధ సిబ్బంది ఐదు గంటలు శ్రమించి కల్వర్టు దగ్గర మురికి కాలువలో దిగి శుభ్రం చేయడం జరుగుతుంది మురికి కాలువల్లో చెత్త వేయటం వలన మురికి నీరు ఆగిపోయినప్పుడు పారిశుధ్య సిబ్బందికి ఇబ్బంది కలుగుతుంది ప్రజలు ఆలోచించి చెత్తను మురికి కాల్వల్లో కాకుండా మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద అమ్మాయి వివాహానికి కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ చేయూత.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 14: మెట్‌పల్లి కి చెందిన యువతి సానియా బేగం వివాహ ఖర్చుల కోసం రూ. 10,000/- ఆర్థిక సహాయం అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. స్థానిక మెట్ పల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకుల ద్వారా సానియా బేగం కుటుంబ సభ్యులకు అందచేసారు. ప్రజల కష్టాలను విని స్పందించడం,అవసరమైన చోట సహాయం చేయడం నిజమైన ప్రజా సేవ. ఆ సేవకు మారుపేరు ఎమ్మెల్యే సంజయ్ నాయకుడు అంటే కేవలం పదవిలో కూర్చోవడం కాదు,ప్రజల సంతోషం కోసం కృషి చేయడం,వారి ఇబ్బందుల్లో తోడుగా నిలవడం అన్నది డా. కల్వకుంట్ల సంజయ్ ఆచరణలో చూపిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ తన కుటుంబ సభ్యుల్లా భావిస్తూ ఎప్పుడూ అందరికీ అండగా ఉంటున్న సంజయ్ సేవా హృదయం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటుంది. చిన్న సహాయం అయినా, అది ఒక నిరుపేద కుటుంబానికి మహా ఆశీర్వాదంగా మారుతుందనే విషయాన్ని మళ్లీ నిరూపించారు. డా. కల్వకుంట్ల సంజయ్కు సానియాబేగం కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో ఉట్నూర్ అడిషనల్ ఎస్పీని కలిసిన మాల సంఘం నాయకులు



అడిషనల్ ఎస్పీ కాజల్ సింగ్ కలిసిన మాల సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఉట్నూరు అడిషనల్ ఎస్పీ కాజల్ సింగ్ మరియు CI ప్రసాద్ మరియు SI ప్రవీణ్ కలిసి ఇటీవల మాల సామాజిక వర్గానికి సంబంధించిన మల్లెల రాములు మేస్త్రి పని చేస్తూ ఉండగా అకస్మాత్తుగా బిల్డింగ్ పనులు నిర్మిస్తుండగా కింద జారిపడి మరణించడం జరిగింది. ఈ విషయంలో కేసు పారదర్శకంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని ఉట్నూరు సిఐ మరియు ASP కేసుకు సంబంధించిన వివరాల్ని తెలియజేస్తూ న్యాయం చేయాలని కోరడమైనది. పాల్గొన్నవారు మాజీ అధ్యక్షులు అల్లూరి భూమన్న వంకటి సుభాష్ ఆశన్న MEO రాహుల్ భూమన్న క్రాంతి కుమార్ ఎల్పుల భూమన్న మల్లెల రమేష్ వెంకటేష్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు ను పరామర్శించిన ప్రజా ట్రస్ట్" చైర్మన్ మోహన్ రావు పటేల్...



ఆంజనేయులు కు ధైర్యాగా ఉండాలని ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ సూచించారు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 14 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం ఆంజనేయులు మాతృమూర్తి మరణించినలి విషయం తెలుసుకున్న ఆత్మీయులు లిమోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ మరియు బీజేపీ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు మోహన్ రావు పాటిల్, దర్మోరలో ఆంజనేయులును పరామర్శించి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకునీ.. ధైర్యంగా ఉండాలని వారి కి సానుభూతిని తెలియజేశారు వారివెంట లిముదోల్ మండల మాజీ ఎంపీపీ సుభాష్ పాటిల్ లోకేశ్వరం మాజీ ఎంపీపీ నారాయణ రెడ్డి,జోహార్ పూర్ మాజీ ఎంపీటీసీ స్వామీ గౌడ్, దర్మోర మాజీ సర్పంచ్ నర్సయ్య దర్మోర మాజీ సర్పంచ్ భాస్కర్ సీఈఓ శంకర్ లి నాయకులు లి డాక్టర్. శ్రీనివాస్ గౌడ్, పోశెట్టి ముత్యం రెడ్డి లి తదిరులు పాల్గొన్నారు

## కోరుట్లలో ట్రస్మా జిల్లా కమిటీ సమావేశం




జగిత్యాల జిల్లా ట్రస్మా కమిటీ సభ్యులు

కోరుట్ల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 14 కోరుట్ల పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్లో జగిత్యాల జిల్లా ట్రస్మా కమిటీ సమావేశం జరిగింది,జిల్లా ట్రస్మ అధ్యక్షులు శ్రీదర్ రావు ఆధ్వర్యంలో పలు తీర్మానాలు చేశారు, అన్ని మండలాల ఎక్జిక్యూటివ్ మెంబర్స్, కరస్పాండెంట్స్ మాట్లాడాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,ఆధునిక విద్యా బోధన చేస్తున్నాం అని, శారీరక ఉల్లాసం కోసం అన్ని పాటశాలల్లో ఆటలకు ప్రాధాన్యం ఇస్తున్నాం అని అన్నారు,అధ్యక్షులు శ్రీదర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు రాబోయే నవంబర్,డిసెంబర్ నెలలో ఆటల పోటీలు నిర్వహిస్తామని,అన్ని మండలాల ట్రస్మా అధ్యక్షులు మండల వారిగా ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని అన్నారు,సమావేశంలో అన్ని మండలాల ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, అధ్యక్షులు,శ్రీదర్ రావు,సెక్రటరీ,బండి మహదేవ్, కృష్ణ ప్రసాద్ రవిప్రసాద్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరం: ఎస్ఐ



గోవిందరావుపేట : అమృత్ తెలంగాణ: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం తగదు అని అలా సేవించిన వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పసర ఎస్ ఐ అచ్చ కమలాకర్ అన్నారు. ఆదివారం స్టేషన్లో ఎస్సై పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ప్రధాన రహదారుల మీద బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ, సేవించిన మద్యం సీసాలను వాటిని రోడ్లపై పగలగొడుతూ వికృత చేష్టలు చేయకూడదని, రహదారిపై వెళ్తున్న వారిని మద్యం సేవించి భయభ్రాంతులకు గురి చేయరాదని అన్నారు.

# టెట్ పరీక్ష నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి




అమృత తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TUTF) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం డిమాండ్ చేశారు. ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తిరుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు మరియు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీకాంత్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిస్తూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేయడం బాధాకరమన్నారు. కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. అదేవిధంగా టెట్ సిలబస్ లో మార్పులు చేయాలని సూచించారు. ఏ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడు అదే సబ్జెక్టులో టేట్ పరీక్ష రాసే వీలు ఉండాలన్నారు. అదేవిధంగా అర్హత మార్కులు కులాలవారీగా కాకుండా అందరికీ ఒకే రకంగా ఉండాలని, 40% అర్హత మార్కులుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ అమలుకు కమిటీ వేయడం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య కార్డులు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను ఓపీఎస్ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. 317 బాధిత ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకురావాలని కోరారు. మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. పిఆర్సి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్ డిఏలను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ శ్రీకాంత్ ఎం జలంధర్ రెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు బలిరామ్ జాదవ్, రాష్ట్ర కార్యదర్శులు గంగ్రత్ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కే.అరుణ, జిల్లా బాధ్యులు, బోథ్ మండల అధ్యక్షులు అప్పల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బైరి సతీష్ వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

### ఘనంగా సన్మానించిన బజార్ హత్నూర్ మండలంలోని మొర్కండి, మదగూడ గ్రామస్తులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి మల్లెపూల నర్సయ్య వన్నెతేస్తారు - ఆడే గజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆడే గజేందర్



హాజరైన కార్యకర్తలు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : జిల్లా పాలనాధికారి మొర్కండి వంతెన గురించి మాట్లాడా, త్వరలో మరమ్మతు పనులు జరుగుతాయి మరియు నూతన పనులు కూడా త్వరగా చేసే విధంగా, అదేవిధంగా మదగూడలో గైడ్ వాల్ నిర్మాణానికి కృషి చేస్తా - ఆడే గజేందర్ పదవి రావడానికి కృషి చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ప్రత్యేక ధన్యవాదాలు, నా మండల ప్రజల ప్రేమాను రాగాలు ఎప్పటి మర్చిపోను - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్యబి బజార్ హత్నూర్ మండలంలోని మొర్కండి, మదగూడలో ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడేగజేందర్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొర్కండి గ్రామస్తులతో,నాయకులతో కలసి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ముఖ్య అతిథి ఆడే గజేందర్ ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు గ్రామస్తులు మాట్లాడుతూ మా మండలానికి చెందిన సీనియర్ నాయకుడికి జిల్లా పదవి రావడం చాలా ఆనందంగా ఉందని, మేము అభిమానించే నాయకుడు ఈ స్థాయికి చేరడం సంతోషంగా ఉంది తెలిపారు మరియు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను మరియు ఆడే గజేందర్ దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి మల్లెపూల నర్సయ్య వన్నెతేస్తారు అని బజార్ హత్నూర్ మండలానికి గర్వకారణం అని తెలిపారు మరియు నియోజకవర్గంలో నూతన గ్రంథాలయాల ఏర్పాటుకు చైర్మన్ కలిసి కృషి చేస్తామని తెలిపారు మరియు జిల్లా కలెక్టర్ మొర్కండి వంతెన గురించి మాట్లాడినాని, త్వరలో మరమ్మతు పనులు జరుగుతాయి మరియు నూతన పనులు కూడా త్వరగా చేసే విధంగా, అదేవిధంగా మదగూడలో గైడ్ వాల్ నిర్మాణానికి కృషి చేస్తా - చేస్తానని తెలిపారు గ్రామంలో నెలకొన్న సమస్యలను ఖచ్చితంగా పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, ఆత్మ డైరెక్టర్ పాశం వేంకటరమణ, ఈర్ల శివుడు, కొడారి నరేష్, మల్లెపూల విజయ్, రాథోడ్ నందు, తొడసాం నాందేవ్, తొడసాం ఇస్తరి నాందేవ్, మహారాజ్ దయానంద్, లక్ష్మణ్, సుంగు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, యువజన అధ్యక్షుడు కనిందే దినేష్, యండి సద్దాం, మౌలానా తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ కేసుల కోసం మధ్యవర్తిత్వ కేంద్రాలు



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 14: దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కేసుల్ని వేగంగా పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు సుప్రీంకోర్టు ముందడుగు వేస్తూనే వుంది. ఈ క్రమంలో లోయర్ కోర్టులో పెండింగ్ కేసుల్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఆర్బిట్రేషన్ తరహాలోనే ప్రతి కోర్టులో మీడియాషన్ సెంటర్స్ ఏర్పాటుకోసం నేషనల్ లీగల్ సర్వీసెస్ కి సుప్రీం కోర్టు కొన్ని మార్గదర్శకాల్ని జారీ చేసింది. జాతీయ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ మార్గదర్శకాల ప్రకారం అన్నీ జిల్లా యూనిట్ల పరిధిలోని జిల్లా లీగల్ సర్వీసెస్ అథరిటీస్ ఆధ్వర్యంలో అన్ని లోయర్ కోర్టుల్లో పెండింగ్ కేసుల లిస్టింగ్ చేయడంతో పాటు వాటి పరిష్కారం కోసం ఆయా కోర్టుల్లోనే మీడియాషన్ సెంటర్లని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో మధ్యవర్తిత్వానికి ఆస్కారం ఉన్న కేసుల్ని ఇరుపార్టీల సహకారం తో సెటిల్/రాజీ చేయడానికి ఆసక్తి, అనుభవం నైపుణ్యం ఉన్న న్యాయవాదుల నుండి దరఖాస్తుల్ని స్వీకరించి ఎంపిక చేసారు. ఎన్నికైన న్యాయవాదులకు శిక్షణ అనంతరం,వారి వారి కోర్టు పరిధిలోనే మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, రాజీకి సిద్దంగా అనుకూలంగా ఉన్న లిస్టింగ్ కేసుల్ని బదిలీ చేసి వాటి పరిష్కరానికీ కృషి చేస్తారు.

ఎల్లుండి నుండి 5 రోజుల ప్రత్యేక శిక్షణ..

జగిత్యాల జిల్లాలోని జగిత్యాల,మెట్ పల్లి, కోరుట్ల,ధర్మపూరి లలో మొత్తం 5 జూనియర్ సివిల్ కోర్టులతో పాటు,2 సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు ఉండగా,వీటిలో దాదాపు 600 కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరానికి ఆస్కారం ఉన్నట్టు జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో గుర్తించారు. వీటి సత్వర పరిష్కరం కోసం ప్రస్తుతం జిల్లా కోర్టులో ఒక మీడియాషన్ సెంటర్ పనిచేస్తుంది. మెట్ పల్లి కోరుట్ల కోర్టుల్లో కూడా మీడియాషన్ సెంటర్లని ఏర్పాటుకి ప్రతిపాదనలు సిద్ధం చేయగా,మెట్ పల్లి నుండి సీనియర్ న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్,బక్కూరి రమేష్, తునికి వేణుగోపాల్ పసునూరి శ్రీనివాస్ లని ఎన్నికచేసారు. మీడియాషన్ సెంటర్ల నిర్వహణ పై వీరికి ఈ నెల 16 నుండి 20 వరకు కరీంనగర్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.

## యూరియా బస్తాల కోసం వెళ్ళుతూ విషాదం..




మహబూబాబాద్ :అమృత్ తెలంగాణ:జిల్లాలోనిగూడూరు మండలం గూడూరు నుండి మహబూ బాబాద్ వెళ్లే జాతీయ రహదారి 365 రోడ్డుపై జగన్ నాయకులగూడెం స్టేజి వద్ద టూ విలర్ బొలెరో ఢీ కొట్టిన సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. దుబ్బగూడెంకు చెందినదారావత్ వీరన్న బానోత్ లాల్యలు యూరియా బస్తాల కొరకు బొద్దుగొండ వెళుతుండగా ద్విచక్ర వాహనం బోలేరా వాహనండీకోంది. బానోత్ వాల్య అక్కడి కక్కడే మృతిచెందగావీరన్నపరిస్థితివిషమంగాఉండడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు

# మన అత్యాశనే ఆసరాగా సైబర్ నేరగాళ్ల మోసాలు.

## వివిధ రకాల సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
## సైబర్ మోసాలకు గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి పిర్యాదు చేయండి.
## ఈవారం 20 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ.
## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: దేశంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అప్రమత్తత అవగాహన తప్పనిసరి అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రత్యేక ప్రకటనల ద్వారా వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మన అత్యాశే సైబర్ నేరగాళ్ల కు అవకాశం అవుతుందని తెలిపారు. ఎప్పుడైనా, ఎక్కడైనా మనిషి అత్యాశను ఆసరాగా చేసుకొని మోసాలు జరుగుతాయిఅని, సైబర్ నేరగాళ్లు సైతం ఇలాగే ఒకటికి రెండు రెట్లు సంపాదించొచ్చని ఆశపెట్టి మీతో కొంత డబ్బుతో పెట్టుబడులు పెట్టిస్తారు, ఆ తర్వాత మీ నుంచి సర్వం దోచేస్తారు అని రూపాయి కి వంద రూపాయలు వస్తున్నాయంటే అనుమనించాల్సిందే అని ప్రజలకు సూచనలు ఇచ్చారు. మల్టీలెవెల్ మార్కెటింగ్, చైన్ కంపెనీల ప్రచారాలను నమ్మి మోసపోకండి. ఇలా నకిలీ వ్యక్తులతో భ్రమ కల్పించి ఒకరిద్దరికి బహుమతులు ఇచ్చి ఆశలు రేకెత్తిస్తారు. ఇంట్లోనే ఉంటూ సులభంగా డబ్బు సంపాదించొచ్చని మాయమాటలు చెప్తారు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇలా పోలీస్ అధికారుల ఫోటోలు డీపీగా పెట్టుకొని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీకు సంబంధించిన వాళ్లు పట్టుబడ్డారని, లేదా వాళ్ల పేరు మీద ఇల్లీగల్ డ్రగ్స్ కొరియర్లు వచ్చాయని, వాళ్లు ఇంకేదో పెద్ద తప్పు పని చేశారని మిమ్మల్ని టెన్షన్లో పెట్టి బురిడీ కొట్టిస్తారు. అలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. లాటరీ తగిలిందని వచ్చే వాట్సాప్ మెసేజ్, %వామీ%ల పట్ల అప్రమత్తంగా ఉండండి. అపరిచిత వ్యక్తులు పంపించే లింకులను క్లిక్ చేసి, లేదా సోషల్ మీడియాలో కనిపించే లింకులని క్లిక్ చేసి మోసపోవద్దు. తస్మాత్ జాగ్రత్త! అనధికారిక లోన్ యాప్స్ నుండి చిన్న క్లిక్ తో మీకు లోన్ వస్తుందనుకుంటే అంతకంటే పెద్ద అగాధంలో పడతారు. వాళ్లు లోన్ ఇస్తున్నప్పుడు మీ ఫోన్లో డేటాను తస్కరించి అందులోని కాంటాక్ట్ లకు అభ్యంతరకమైన మెసేజులు పంపుతారు.అట్టి లోన్ యాప్స్ పట్ల తస్మాత్ జాగ్రత్త.

ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఈ వారం రోజుల వ్యవదిలో జరిగిన కొన్ని సైబర్ సంఘటనలు.

నేరేడుగోండా మండల కేంద్రంలోని ఒక వ్యక్తి లోన్ అప్ ద్వారా మోసపోయాడు, లోన్ వచ్చిందని ప్రాసెసింగ్ ఫీస్ పేరుతో విడుదలవారీగా బాధితుని వద్ద నుండి 1,17,700/-తస్కరించడం జరిగింది.

ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలో టెలిగ్రామ్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయాలని బాధితుని 40 వేల రూపాయలను తిరస్కరించడం జరిగింది.

ఇంస్టాగ్రామ్ నందు పిల్లల బొమ్మలు కొనుగోలుకై విడతలవారీగా బాధితుని వద్దనుండి 12 వేల రూపాయలను తీసుకొని మోసం చేయడం జరిగింది.

ఆదిలాబాద్ వన్ టౌన్ పరిధిలో బాధితునికి తమ కుమారుడు కేసు నందు ఉన్నాడంటూ బాధితుని వద్ద నుండి 30 వేల రూపాయలను ఫేక్ పోలీస్ అధికారి పేరుతో తస్కరించడం జరిగింది.

టెలిగ్రామ్ ద్వారా తెలియని లింకులను ఉపయోగించడంతో బాధితులు తమ వివరాలను డబ్బులను సైబర్ నేరగాలచే మోసపోవడం జరుగుతుందని జాగ్రత్తలు వహించాలని సూచించారు.

ఈవారం జిల్లా వ్యాప్తంగా 20 సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ప్రజలు అప్రమత్తతో వ్యవహరిస్తూ సైబర్ నేరానికి గురైన వెంటనే లేదా జాతీయ సైబర్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేసి త్వరితగతిన సహాయం పొందాలని సూచించారు.

## ఓటమి భయంతోనే ఎలక్షన్ జరపకుండా pacs కు ఇన్ ఛార్జ్ ల నియామకం

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 14 జగిత్యాల జిల్లా లో 23 మంది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పాక్స్ )చైర్మన్ లను ప్రభుత్వం తొలగించింది ఈసందర్భంగా మల్లాపూర్ పాక్స్ చైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు బద్దం అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతమంది మంది చైర్మన్ లను తొలగించడం అప్రజాస్వామికమని,ఆగస్టు14 ,2025 రోజున చైర్మన్ల పదవి కాలంఆరు నెలల పాటు పొడిగిస్తూ జి ఓజారీ చేసింది,సరిగ్గా నెల రోజులు పూర్తి కాక ముందే సెప్టెంబర్13,2025 న23మంది చైర్మన్ లను తొలగించడం కాంగ్రెస్ అవినీతి రాజకీయమన్నారు సహకార సంఘాలకు ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదని ,రైతులే ఎన్నికల ఖర్చు దగ్గర నుండి ఉద్యోగుల జీతభత్యాల వరకు భరిస్తారని ఓటమి భయంతోనే ఎలక్షన్ లు జరపకుండాఇన్చార్జ్ లను నియమించిందని ఆయన అన్నారు అంతే కాకుండ సెప్టెంబర్ 132025చైర్మన్ లను తొలగించినట్టు అమల్లోకొస్తే సెప్టెంబర్ 10న తాను ప్రారంభించిన నూతన గ్రామ పంచాయితీ ప్రారంభోత్సవం ప్రోటో కాల్ ప్రకారమే జరిగినట్టు అవుతుందని అభిప్రాయపడుతున్నారు మండలంలో గత ప్రభుత్వం పూర్తి చేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రిబ్బన్ కట్టింగ్ చేస్తుందే తప్ప కొత్తగా చేసేదేమీ లేదని,రైతులకు సకాలంలో యూరియా అందించలేని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంబంధించిన సహకార సంఘాల పై పెత్తనం చెలాయించడం దారుణమని,గ్రామ స్థాయి నాయకులు గ్రామ పంచాయతీల్లో ,మండలస్థాయి నాయకులు మండల పరిషత్ లలో పెత్తనం చెలాయించడం అప్రజాస్వామికమని రైతులు మండిపడుతున్నారు

# ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి అండగా భోస్లే మోహన్ రావు పాటిల్



చెక్కు అందజేస్తున్న అదృశం



ఇల్లు కాలిపోయిన బాధితులకు ఆర్థిక సాయం అందజేసిన మోహన్ రావు పటేల్

నిర్మల్ జిల్లా ముథోల్ సెప్టెంబర్ 14 అమృత్ తెలంగాణ మండలం బోరిగాంలి గ్రామానికి చెందిన లక్ష్మీబాయిలి అనే మహిళకు చెందిన ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్ జరిగి కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పాటిల్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ట్రస్ట్ ఆధ్వర్యంలో తక్షణ సాయంగా ఆర్థిక సాయం అందజేశారు. అనుకొని సంఘటనలకు ట్రస్ట్ అండగా ఉంటుందని అన్నారు

# గోదుర్ లో మొక్కజొన్న పంటపై అవగాహన కార్యక్రమం

## సిపి 333తో అధిక దిగుబడి రైతు: దావ నరేష్ లక్ష్మీ






ఇబ్రహీంపట్నం అమృత తెలంగాణ సెప్టెంబర్ 14 మండలంలోని గోదురు గ్రామంలో మొక్కజొన్న పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు, గోడూరు గ్రామంలో దావ నరేష్ లక్ష్మి అనే రైతు సిపి 333 రకం మొక్కజొన్న పెట్టడం వల్ల అధిక దిగుబడులు వచ్చాయని రైతు దావ నరేష్ లక్ష్మి మొక్కజొన్న పంట వద్ద కంపెనీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు, పంట ఏ విధంగా వచ్చిందో వివరిస్తూ ఒక్కో మొక్కజొన్న కంకికి 16 18 వరసల విత్తనాలు ఉన్నాయని తెలిపారు, సిపి మొక్కజొన్న కంపెనీ సెక్షన్ మేనేజర్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ సిపి పంట ఈ ప్రాంతానికి అనువైన పంట అని చీడ పీడ రోగ నివారణకు తట్టుకొని అధిక దిగుబడి వస్తుందని చాలామంది రైతులు ఇక్కడ వేశారని చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఈ సీపీ పంటను అధిక ఎకరాల్లో పండిస్తున్నారని తెలియజేశారు, చుట్టుపక్కల రైతులు పదుల సంఖ్యలో వచ్చి పంటను చూసి వెళ్లారు, అటుగా వెళుతున్న మహిళ రైతులు కూడా వచ్చి చూసి ఆశ్చర్య పోవడం కొసమెరుపు కార్యక్రమంలో సిపి కంపెనీ ఎంప్లాయిస్ నరేష్ రావు పసుల మోహన్ రైతులు బండి గోపాల్ బండి గంగారెడ్డి పసుల లక్ష్మణ్ దేవరాజ్ దావ రాజ్ కుమార్ , పసుల రాజేందర్ దావా జలంధర్, యువ రైతులు మహిళ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..







నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి): సెప్టెంబర్ 14 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని రాంపూర్ గ్రామం వద్ద 61వ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైంసా పట్టణంలోని రాహుల్ నగర్ కు చెందిన రోహిత్ (21) మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బైంసా వైపు నుండి నిర్మల్ అతివేగంగా వెళ్ళటంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. నర్సాపూర్ ఎస్ఐ గణేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నిలువెత్తు అందగత్తె అదరహో



తెలుగు ప్రేక్షకులకు ఎస్ ఎం ఎస్ సినిమా తో పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా. ఈ అమ్మడు తక్కువ సమయంలోనే బ్యాక్ టు బ్యాక్ చిన్నా మీడియం రేంజ్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు ను దక్కించుకుంది. హీరోయిన్ గా తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా నటిస్తూ దాదాపు పుష్కర కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న రెజీనా ఇప్పటికి కూడా పలు సినిమాల్లో నటిస్తూ ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న పలు సినిమాలు చర్చల దశలో.. కొన్ని షూటింగ్ దశలో ఉన్నాయి. హీరోయిన్ గానే కాకుండా స్పెషల్ సాంగ్ లో కనిపించడం.. ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తూ బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో కూడా తగ్గేదే లే అన్నట్లుగా అందాల ఆరబోత చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టిస్తోంది. తాజాగా రెజీనా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పెద్ద ఎత్తున అందాల ఆరబోత చేయకున్నా కూడా నిలువెత్తు అందం అనిపించేలా బాటమ్ యాంగిల్ ద్వారా ఈ అమ్మడి అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ కొంటగా చూస్తున్న రెజీనా అందం ను చూసి ప్రతి ఒక్కరు కూడా అదరహో అనకుండా ఉండలేరు అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. ఇటీవలే మెగాస్టార్ సినిమా లో ఐటెం సాంగ్ చేసిన ఈ అమ్మడు మరిన్ని ఐటెం సాంగ్స్ ను చేసేందుకు సిద్ధం అన్నట్లుగా ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ తో అలరించే ముద్దుగుమ్మ రెజీనా స్టార్ హీరోలకు జోడీగా హీరోయిన్ గా నటించే అవకాశాలు మాత్రం ఇప్పటి వరకు దక్కించుకోలేక పోయింది. ఆ ఆఫర్లు రాకపోవడంతో స్టార్ హీరోయిన్ గా మాత్రం ఈ అమ్మడు గుర్తింపు దక్కించుకోలేక పోయింది.


## వింత వ్యాధి గురించి బయటపెట్టిన హీరోయిన్



సినిమా రంగంలో నటీనటులు పైకి ఎంత స్టార్స్ హోదా తో కనిపించినా కూడా తెర వెనుక వారు కూడా అందరీలనే కొన్ని సమస్యలను తరచుగా ఎదుర్కొంటూ ఉంటారు. కొంతమందికి ఎంత డబ్బులు ఉన్నా కూడా నయం చేయలేని జబ్బులు వారిని ఇబ్బంది పెడుతూనే ఉంటాయి. అలాగే ఇటీవల ఒక హీరోయిన్ తన దీర్ఘకాలిక వ్యాధి గురించి చెప్పుకుని ఎవరు తప్పుగా అర్థం చేసుకోవద్దని ఒక వివరణ అయితే ఇచ్చింది. ఇష్క్ విష్క్' 'ఢిల్లీ బెల్లీ' సినిమాలతో బాలీవుడ్ లో గుర్తింపు పొందిన నటి షెనాజ్ ట్రెజరీ తన వ్యాధి గురించి సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ 40 ఏళ్ల నటి ప్రోసోపాగ్నోసియా అనే వ్యాధితో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. అది ఎలాంటి వ్యాధి అంటే ఎవరైనా వ్యక్తిని కొత్తగా కలిసినప్పుడు ఆ తర్వాత మళ్లీ అతన్ని గుర్తుపట్టలేనంతగా ఉంటుంది అని కొన్నిసార్లు తరచుగా కలిసే వ్యక్తిని కూడా చాలా ఈజీగా మర్చిపోతూ ఉంటాను అని ఈ బ్యూటీ తెలియజేసింది. ఇక ఈ వ్యాధి కారణంగా మనుషులను చాలాసార్లు గుర్తుపట్టలేని సమయంలో ఎదుటివారు తనకు పొగరు అని అనుకున్నారు అని కొన్నిసార్లు అయితే మొహం మీదే ఆ విషయాన్ని కూడా చెప్పినట్లుగా తెలియజేసింది. కానీ నా పరిస్థితి గురించి వారికి వివరణ ఇచ్చేవరకు అర్థమయ్యేది కాదని ఈ విషయంలో కొన్నిసార్లు నేను మానసికంగా ఆందోళన కూడా చెందానని షెనాజ్ ట్రెజరీ పేర్కొంది. మొదట నేను ఇలా ఎందుకు జరుగుతుంది అని వైద్యులను అడిగినప్పుడు కొన్ని పరీక్షలు చేసిన అనంతరం వ్యాధి గురించి బయటపడినట్లుగా ఈ బ్యూటీ తెలియజేసింది. మెదడుకు సంబంధించిన ఈ వ్యాధి కొంతమంది ముఖాలను గుర్తుపట్టలేని విధంగా చేస్తుందని అయితే వారి హెయిర్ స్టైల్ చూసి గుర్తు పట్టే విధంగా మాత్రం అవకాశం ఉంటుంది అని వివరణ ఇచ్చింది. అయితే నెక్స్ట్ టైం వచ్చినప్పుడు ఆ వ్యక్తి తన హెయిర్ స్టైల్ మార్చుకుంటే మాత్రం మళ్ళీ మర్చిపోతాను అని కూడా షెనాజ్ ట్రెజరీ తెలియజేసింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## స్విమ్మింగ్ లో షామా సోయగాలు



దాదాపుగా పాతిక సంవత్సరాల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్ గా చేసిన ప్రయత్నాలు విఫలం అవ్వడం తో బుల్లితెరపై కూడా తన అదృష్టం ను పరీక్షించుకుంది. 2003 సంవత్సరంలో యే మేరీ లైఫ్ హై తో సోనీ టీవీ ద్వారా బుల్లి తెర ప్రేక్షకులకు చేరువ అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే మంచి పాపులారిటీని దక్కించుకున్నాడు. సోనీ టీవీలో ప్రసారం అయిన ఎన్నో షోలు మరియు సీరియల్స్ లో మెప్పించిన ముద్దుగుమ్మ షామా సికిందర్ ఆకట్టుకునే అందం తో పాటు నటన విషయంలో కూడా విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. నటిగానే కాకుండా మోడల్ గా కూడా సుదీర్ఘమైన కెరీర్ ను కొనసాగించిన ఈ అమ్మడు ముందు ముందు మరింతగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అన్నట్లుగా ఉంది. నాలుగు పదుల వయసులో పడ్డా కూడా షామా సికిందర్ అందాల ఆరబోత ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈమద్య కాలంలో ఈ అమ్మడి సోషల్ మీడియా ఫోటోలు కుర్రకారులో సైతం హీట్ ను పెంచుతున్నారు. పాతికేళ్ల ముద్దుగుమ్మకు ఏమాత్రం తగ్గకుండా కళ్లు పెద్దవి చేసి మరీ చూసే విధంగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా స్విమ్మింగ్ పూల్ లో పింక్ బికినీ లో క్లీవేజ్ షో చేస్తూ మతులు పోగొట్టే విధంగా అందాల ప్రదర్శణ చేసిన ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా రోజులుగా ఈ అమ్మడి హాట్ ఫోటోలు రెగ్యులర్ గా సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com